ప్రజాశక్తి
ఆదివారం 14 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు

జేఈఈ మెయిన్స్‌కు ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాల్లో మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తామని, అందుకు అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టామని కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. శనివారం ఉదయం కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్‌పి వి హర్షవర్ధన్‌రాజుతో కలిసి జిల్లాలో జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించి ఏర్పాటు చేయనున్న పరీక్షా కేంద్రాలు ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కేంద్రాన్ని, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల, బ్రిలియంట్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్‌లను సందర్శించి చేపట్టవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్‌లో జరుగుచున్న ఎపి ఉపాధ్యాయ అర్హత పరీక్షను, డిఆర్‌ఆర్‌ఎం స్కూల్‌లో జరుగుచున్న నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించి జిల్లాలో 6 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ▶ 2లో

వాగు పోరంబోకు కబ్జా

ఆక్రమిత భూమి ఖరీదు రూ.2 కోట్లు ◆ విచారణ జరపాలంటున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-మార్కాపురం

అధికార పార్టీ నేతలు దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనుకున్నట్లుగా ఉంది. ఎక్కడబడితే అక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారు. ఆక్రమిత భూములకు పథకం ప్రకారం దస్త్రాలు సృష్టిస్తున్నారు. తద్వారా లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారు. రూ.కోట్లు గడించాలనే ఆశతో వాగుపోరంబోకు భూములను సైతం వదిలిపెట్టడం లేదు.

మార్కాపురం మడలంలోని గజ్జలకొండ గ్రామానికి ఆనుకుని వాగుపోరంబోకు భూమి ఉంది. ఓ విధంగా చెప్పాలంటే అది వాగే. అదే వాగును ఆనుకుని సర్వే నెంబరు 271లో ఎ॥ 0.97 సెంట్లు భూమి అధికార పార్టీ నేత కుటుంబ సభ్యులకు చెందినగా రికార్డుల్లో ఉంది. నివాసాలకు యోగ్యంగా ఉన్నందున ఆ భూమికి గిరాకీ ఉంది. అక్కడ సెంటు స్థలం రూ.లక్ష పలుకుతోంది. తనకు చెందిన భూమితో పాటు అందులో కలిసిపోయే వాగు భూమిని సైతం ఆక్రమించాడు. ఏకంగా రెండు ఎకరాలకు పైగా భూమిని సొంతం చేసుకున్నాడు. ఆక్రమించిన వాగులో రస్తా ఉంది. ఆ రస్తా కూడా ఆక్రమణలో మాయమైంది. వాగు ఆక్రమణ బహిరంగంగా జరిగినా నోరు విప్పేందుకు జనం జంకుతున్నారు. ప్రస్తుతం సొంత భూమితో పాటు ఆక్రమిత వాగు భూమిని చదును వేసి వెంచర్ వేశాడు. సెంటు రూ.లక్ష చొప్పున విక్రయించేందుకు ఆమ్రణదారుడు సిద్ధమయ్యాడు. ఆక్రమణదారుడికి ఆ గ్రామ రెవెన్యూ అధికారి వత్తాసు పలికినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాగు భూమి ఆక్రమణతో పాటు అనధికార వెంచర్‌కు సహకారం అందించినందుకు అమ్మకంలో వచ్చే ఆదాయంలో కొంతభాగం వాటా కుదుర్చుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పలువురు గ్రామస్తులు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆక్రమిత వాగు ఇదే!

చెస్ ఆణిముత్యం 'ఆముక్త'

మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్ కైవసం ◆ అభినందించిన కలెక్టర్ పి రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పివిఆర్ బాలికోన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని గుంటక ఆముక్త చదరంగంలో విశేష ప్రతిభ కనబరిచింది. జర్మనీలో నిర్వహించిన అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో తన తొలి ఓపెన్ మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్ సాధించి సత్తా చాటింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రకాశం కలెక్టర్ పి రాజాబాబు ఆముక్తను ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

ఆముక్త తాజా అంతర్జాతీయ విజయం

కేవలం 13 ఏళ్ల వయసులోనే 2208 ఫైడే ఎలో రేటింగ్‌తో మహిళా ఫైడే మాస్టర్ (డబ్ల్యూఎఫ్‌ఎం) టైటిల్ కలిగిన ఆముక్త, జర్మనీలో జరిగిన అంతర్జాతీయ టోర్నమెంట్‌లో దేశ విదేశాల నుంచి పాల్గొన్న శక్తివంతమైన క్రీడాకారిణుల మధ్య అత్యుత్తమ ప్రదర్శన చేసి తన మొదటి మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇది ఆమెను భవిష్యత్‌లో మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ మాత్రమే కాకుండా మహిళా గ్రాండ్‌మాస్టర్ దిశగా దృఢంగా నడిపించే మైలురాయిగా నిలిచింది.

ప్రధాన అంతర్జాతీయ విజయాలు

ఆముక్త 2025లో తజికిస్తాన్‌లో జరిగిన వెస్టర్న్ ఆసియా యువ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ర్యాపిడ్ విభాగంలో స్వర్ణ పతకం, ర్యాపిడ్, బ్లిట్జ్, స్టాండర్డ్ విభాగాల్లో పలు పతకాలు సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో వివిధ వర్గాలలో ఆముక్త స్థిరంగా పాయింట్లు సాధిస్తూ, కఠినమైన పోటీలోనూ తన ప్రతిభను నిరూపించుకుంటూ వచ్చింది.

జాతీయ స్థాయి ప్రతిభ

జాతీయ స్థాయిలో అండర్-11, అండర్-13, అండర్-15 వయో విభాగాలలో, అలాగే జట్టు ఫార్మాట్‌లలో భారతస్థాయి ఛాంపియన్‌షిప్‌లలో ఆముక్త అనేకసార్లు అగ్రస్థానాల్లో నిలిచింది. 2025లో నేషనల్ అమెచ్యూర్ బి-2300 (మహిళల విభాగం) బోధ్‌గయాలో నిర్వహించిన టోర్నమెంట్‌లో 9 రౌండ్లలో 6 పాయింట్లు సాధించి మూడో స్థానం దక్కించుకోవడం ఆమె స్థిరమైన ఫార్మ్‌కు నిదర్శనం.

రాష్ట్ర స్థాయి విజయాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆముక్త ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. 2024లో రాష్ట్ర అండర్-17 బాలికల చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలవడంతో పాటు, 2023లో అండర్-11 బాలికల రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచింది. ప్రకాశం జిల్లాలో అండర్-17 బాలికల టోర్నమెంట్ వంటి అనేక జిల్లా స్థాయి టోర్నమెంట్‌లలో అగ్ర స్థానాలు సాధిస్తూ రాష్ట్ర చెస్ రంగంలో తన స్థానాన్ని బలంగా స్థిరపర్చుకుంది. గుంటక ఆముక్త. ఒంగోలు పివిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆముక్త, పాఠశాల విద్యను, ప్రతిదినం 4,5 గంటల గట్టి చెస్ సాధనతో సమతుల్యంగా కొనసాగిస్తోంది.



ఆముక్తను అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బూచేపల్లి

ప్రైవేటీకరణపై ఉద్యమం ఆగదు

15న ఒంగోలులో ర్యాలీ: మీడియా సమావేశంలో బూచేపల్లి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వైసిపి ప్రభుత్వం మంజూరు చేయించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వం నడిపే వరకు ఉద్యమం ఆపేదిలేదని వైసిపి స్పష్టం చేసింది. శనివారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో మంజూరు చేయించిన 17 మెడికల్ కాలేజీల్లో 7 పూర్తి కాగా వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న 10 మెడికల్ కాలేజీలు పిపిపి పేరుతో తమ అనుయాయులకు అప్పనంగా కట్టబెట్టే యత్నాలను సహించేది లేదని అన్నారు. ఈ కళాశాలలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి, అవసరమయిన సిబ్బందిని నియమించి 50శాతం నిర్మాణం పూర్తి గావించిన కాలేజీలు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. తాము చేపట్టిన కోటి సంతకాలు సేకరణలో ప్రజల మనోభావాలు వ్యక్తమయినట్లు వెల్లడించారు. కూటమి అధికారం చేపట్టిన తరువాత పరిపాలనతో పాటు, రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. సంపద సృష్టిస్తామని ఎన్నికల్లో నమ్మబలికితే ఏదో అనుకున్నామని, మెడికల్ కాలేజీలతో పాటు ఎకరా 99 పైసల వంతున తన అనుయాయులకు పప్పు బెల్లాలు మాదిరిగా పంచుతారని అనుకోలేదని ఘాటుగా విమర్శించారు. 18 నెలలు కాలంలో రూ.1.80 లక్షలు అప్పు తెచ్చిన చంద్రబాబు కేవలం రూ.4 వేల కోట్లు వెచ్చించి మెడికల్ కాలేజీలు నిర్మించాలేరా అని ప్రశ్నించారు. కేవలం 4వేల కోట్లు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఖర్చు చేయలేని ప్రభుత్వం మరో మూడేళ్ళ రాష్ట్ర ప్రజల ▶ 2లో

జేఈఈ మెయిన్స్‌కు ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ ఆరు కేంద్రాలను జిల్లా ఎస్‌పితో కలిసి సందర్శించి జేఈఈ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సంబంధించి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించామన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో కూడా జేఈఈ మెయిన్స్ పరీక్ష ఇవే కేంద్రాల్లో నిర్వహించామన్నారు. బ్రిలియంట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ పై గతంలో ఏసీ, తాగునీటి నిర్వహణపై కొన్ని ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత మేనేజ్‌మెంటును ఆదేశించారు. జిల్లా ఎస్‌పి వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ పరీక్షా నిర్వహణకు సంబంధించి జారీ అయిన మార్గదర్శకాల మేర ఏర్పాట్లను పరిశీలించామన్నారు. పరీక్ష జరిగే సమయంలో అవసరమైన బందోబస్తు ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని ఎస్‌పి తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి బి చినఓబులేసు, విద్యా శాఖ అధికారులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణపై ఉద్యమం ఆగదు: బూచేపల్లి

(మొదటిపేజీ తరువాయి)

ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుతుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకం అమలు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. లక్షల కోట్లు అప్పులు తెచ్చిన చంద్రబాబు ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలన్నారు. పేద ప్రజలన్నా, ప్రజారోగ్యం అన్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ధ్వజమెత్తారు. ప్రజల కనీస అవసరాలు తీర్చలేని కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా తొలిసారి తాము చేపట్టిన కోటి సంతకాల ఉద్యమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఒక్క మార్కాపురం నియోజకవర్గంలో ప్రభుత్వమే మెడికల్ కాలేజీ నిర్వహించాలని 85 వేల మంది ప్రజలు సంతకాల ఉద్యమంలో పాల్గొన్నట్లు విశ్లేషించారు. కాగా జిల్లా వ్యాప్తంగా 5.26 లక్షల మంది సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. సేకరించిన సంతకాల పత్రాలతో ఈ నెల 15న ఉదయం 10.30 గంటలకు వైఎస్ విగ్రహం నుంచి పార్టీ కార్యాలయం వరకు 10వేల మందితో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ఇన్‌చార్జుల నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శివప్రసాద్ కోరారు. మెడికల్ కాలేజీలు ప్రభుత్వం నడుపుతామని ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేశారు. కాగా వెనుకబడిన ప్రాంతంగా ఉన్న మార్కాపురంను జిల్లాగా ప్రకటిస్తేనే సరిపోదని, జిల్లా అభివృద్ధికి అవసరం అయిన నిధులు, వనరులు కల్పించాలని సమకూర్చాలన్నారు. ప్రస్తుతం ఉన్న భౌతిక పరిస్థితిల్లో మార్కాపురం మరింత వెనుకబాటుకు గురవుతుందన్నారు. మాగాణి రైతుకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని కోరారు. తమ ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా రూ.1,800 నుంచి రూ.2 వేలకు ధాన్యం కొనుగోలు చేసిన అంశాన్ని గుర్తుచేశారు. కాగా సాగర్ జలాలు చివరి భూములకు నీరు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు పార్లమెంట్ రాష్ట్ర సెక్రటరీ బొట్ల రామారావు, ఇసిఇ సభ్యులు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, దుంపా చెంచురెడ్డి, ఉప్పలపాటి ఏడుకొండలు(వేణు), గోనుగుంట రజిని, కూనం గౌతమ్, రాయని వెంకటరావు, పెట్లూరు ప్రసాద్, బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ అప్సర్, షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు: డీఆర్వో

ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హాస్టల్ విద్యార్థులకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దని జిల్లా రెవెన్యూ అధికారి బిచ్చిన ఓబులేసు అధికారులకు సూచించారు ఒంగోలు అన్నవరప్పాడు సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం నెంబర్-7ను శనివారం రాత్రి జిల్లా రెవెన్యూ అధికారి ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వంట గదిని, తాగునీటి వసతులను, మరుగుదొడ్లను, స్టోర్ గదిని పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా, ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా లేదా, వారి ఆరోగ్య పరిస్థితులు, కల్పిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు వసతులు బాగున్నాయని, ప్రతినెలా వైద్యులు వచ్చి పరీక్షలు చేసి వెళతారని డిఆర్‌ఓకు వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని వసతి గృహం సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా

విద్యార్థులతో కలిసి భోంచేస్తున్న డిఆర్వో ఓబులేసు

కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు బాలుర వసతి గృహాన్ని పరిశీలించామన్నారు. వసతులు, భోజనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వసతి గృహంలో మొత్తం 95 మంది విద్యార్థులు ఉన్నారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్, ఏఎస్‌డబ్ల్యూవో సింగయ్య, హాస్టల్ వార్డెన్ డి అంకబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్

ఎంపీని కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక రామ్‌నగర్ రెండో లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ఎంపిని కలిసిన ఆమె పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. స్థానిక తన నివాసంలో శనివారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారి వినతులను నేరుగా స్వీకరించారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

In the honourable court of the civil judge (JUNIOR DIVISION) at Gajuwaka.
O.S 86/2023.

Between :
Tanguturi Subbaraidu ... Plaintiff.
And
Tammisetti Anka Rao ...Defendent.

SUMMONS

To,
Tammisetti Anka Rao. S/O Tammisetti Golagayya @ Raju, Hindu, aged about 50 Years, residing at Room No-4, Janapadu sydulu Nilayam, Naju theatre line, Sagar Kalava gattu, opp. Surya School, Pericharla village, Medikonduru Mandal, Prakasham district.

పై నంబర్ దావాలో పై కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున సదరు కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 6-1-2026 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని లేక మీ తరుపున లాయర్ గారు గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములను తెలుపుకొనవలెను. లేనిచో మీ వరోక్షమందు పై నెంబర్ దావా తీర్మానించబడును.

మద్దాల రామకృష్ణారావు.
మద్దాల జ్యోత్స్న.
వాది తరుపు అడ్వకేట్స్,
గాజువాక.
cell:-7780503464.

CHANGE OF SURNAME

I, **POTUGANTI KISHORE KUMAR** (Old name), S/O **POTUGANTI RADHA KRISHNA MURTHY,** Resident of Door No. 3-27-8, Anuradha Nilayam, House No-4, Satyanarayanapuram, Balakrishna puram, Ongole, Prakasam District -523001, Andhra Pradesh, India. I, have Changed my Surname as **POTHUGANTI KISHORE KUMAR** (New Name) S/o **POTUGANTI RADHA KRISHNA MURTHY,** Hereafter my surname is known as **POTHUGANTI KISHORE KUMAR** (New Name) S/o **POTUGANTI RADHA KRISHNA MURTHY.**

PASSPORT LOST

I, **BELLAMKONDA VENKATA SATISH KUMAR** was lost it on 05-12-2025, while Shifting my residence from one place to other place bearing original Passport number is No.**F0903270** issued on the name of **BELLAMKONDA VENKATA SATISH KUMAR** S/o **BELLAMKONDA VENKATESWARLU,** at Door No.7-580 - - X-17, Revenue Ward No 7, Markapur Town and mandal, Prakasam district, If anyone find it, please inform at the following mobile number: **96666 98589**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P 141/2025

సత్తేలి రవికుమార్ ...పిటిషనర్
వర్సస్
సత్తేలి నాగలక్ష్మి వగైరాలు ...రెస్పాండెంట్స్

టు,
1వ రెస్పాండెంట్ చిరునామా
సత్తేలి నాగలక్ష్మి భర్త రవి కుమార్,
హిందూ, వయస్సు 28 సంవత్సరాలు,
గృహిణి, రావిపాడు గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 27-12-2025న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 08-12-2025

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
పిటిషనర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం. **9393442442**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, కోదాడ నందు
I.A. No. 162/2022 in O.S. No. 93/2022

మధ్యన:
బెలిది అశోక్ ....వాది
వర్సెస్
గుంటూరి వెంకట ప్రకాష్ ...ప్రతివాది

ఇందుమూలంగా పైన వున్న ప్రతివాదికి తెలిజేయునది ఏమనగా మీ నుంచి డబ్బులు రాబట్టుకొనుటకు పైన తెలిపిన వాది పైన తెలిపిన కోర్టులో మీ మీద దావా వేసివున్నారు. ఈ దావాలో ఐ.ఎ. కూడా కలదు. సమన్లు మరియు నోటీసులు పెండింగ్‌లో కలవు. దావా యొక్క వాయిదాతేది 29-12-2025 నాడు కలదు. కావున పైన పేర్కొన్న ప్రతివాది అయిన మీరు ఆ రోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించ బడును.

(గౌరవనీయులైన కోర్టువారి అనుమతితో)

కోదాడ
తేది: 13-12-2025

తూములూరి సీతారామరాజు,
వాది తరఫు న్యాయవాది,
కోదాడ.
సెల్ : 9290147373.

బహిరంగ ప్రకటన

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, సంతపేట నివాసి **తలపల రోశయ్య గారి కుమారుడు అంకమ్మరావు గారు** మాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానికానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఒంగోలు సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.4265/2016** గా కొనుగోలు చేసి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవిస్తున్నారని, సదరు దస్తావేజునకు లింకు దస్తావేజు అయిన ఒంగోలు సబ్‌రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన **దస్తావేజు నెం.5267/2010**ని పోగొట్టుకున్నారని, సదరు విషయమై, ఒంగోలు 1టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చి యున్నారని, సదరు పోలీసువారు, సదరు పోయిన దస్తావేజు దొరకలేదని సర్టిఫికేట్ ఇచ్చియున్నారు. ఈ దిగువ షెడ్యూలు ధాఖలా ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమయిన హక్కులు గాని అభ్యంతరములు గాని ఉన్న యెడల లేదా సదరు పోయిన దస్తావేజు దొరికిన యెడల ఈ నోటీసు ప్రచురించిన **15 పదిహేను దినములలోపు** స్వయముగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని, తగిన దస్తావేజులతో ఈ క్రింది సంతకందారును సంప్రదించగలరు. లేని యెడల సదరు పోయిన దస్తావేజు దొరకలేదని, ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి, ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై లావాదేవీలు జరుపగలరు. గడువు తరువాత వచ్చు అభ్యంతరములు, నా క్లయింటును బద్ధపరచజాలవని యావన్మందికి తెలియజేయడమయినది.

షెడ్యూలు

'ఎ' షెడ్యూలు : ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో చేరిన మామిడి పాలెం గ్రామ సర్వే నెం 81/7రు మొత్తం 2155.5/9 చ.గ.లు స్థలమునకు హద్దులు : **తూర్పు** : బొడ్డు వెంకయ్య గారి ఆస్తి, **దక్షిణం** : కొటారు వెంకట రామయ్య, వగైరాలు సొంత దారి, **పడమర:** హౌసింగ్ బోర్డు వారి ఆస్తి, **ఉత్తరం** : 60-0 అడుగుల వెడల్పు గల రోడ్డు.
ఈ హద్దులలోని స్థలం 2155.5/9 చ.గ. స్థలములో ఆ నిర్దిష్టపు, అవిభాగ్యపు స్థలము 45.4/9 చ.గ.

'బి' షెడ్యూలు : డిటా నంబరులో **"సాయి మహరాజ్ విల్లాస్"** 'బి' బ్లాక్ పోర్తు ఫ్లోరులోని ఉత్తర దిశ గల ప్లాటు నెం.501, దాఖలా **అసెస్‌మెంటు నెం.1035035524** గల ప్లాటుకు హద్దులు **తూర్పు** : కారిడార్, **దక్షిణం** : లెఫ్ట్, ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.
ఈ హద్దులలోని ఆర్.సి.సి. ప్లాట్ 1600 చ.అ. సమస్త ఈజ్‌మెంట్ హక్కులతో.

ఒంగోలు తేది : **13-12-2025**

ఇట్లు... **చల్లా వెంకటప్పారెడ్డి**
న్యాయవాది, డోర్ నెం.46-139-63, వెంకటేశ్వరస్వామి గుడి దగ్గర, సమతా నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. సెల్ : 9848044909

ప్రజాశక్తి

ఆదివారం 14 డిసెంబర్ 2025

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. శింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సన్నెబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ వి.లీలా శ్యాంసుందరి మాట్లాడుతూ వివాదాలను పరస్పర సమ్మతితో పరిష్కరించుకునేందుకు ఇదొక సమర్ధవంతమైన వేదిక అని తెలిపారు. లోక్ అదాలత్‌లో 185 క్రిమినల్ కేసులు, 29 సివిల్ కేసులు, 842 ఎస్‌టిసి, పెట్టీ కేసులు కలిపి మొత్తం 1056 కేసులను రాజీ చేసినట్లు జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ చావా హాజరత్తయ్య, కొండపి సిఐ జి.సోమశేఖర్, న్యాయవాదులు బక్కమంతుల వెంకటేశ్వర్లు, కొల్లూరి నరసింహరావు, పాలవల్లి సంజీవరెడ్డి, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

శింగరాయకొండలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి లీలా శ్యాంసుందరి

కనిగిరి : కనిగిరి కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా 1411 కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.రూపశ్రీ తెలిపారు. క్రిమినల్ కేసులు 103,సివిల్ కేసులు 17, భరణం కేసులు 3,గహహింస కేసులు 2, చెక్ బౌన్స్ కేసులు 7, ఎస్‌టిసి కేసులు 1279 పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరిలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ

దర్శి : లోక్ అదాలత్‌లో 203 కేసులను పరిష్కరించినట్లు లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కేసులను రాజీ చేసుకోవడం రాజమార్గమన్నారు. ఈ సందర్భంగ్గా 200 క్రిమినల్, మూడు సివిల్ కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. 90 ఎక్సైజ్ కేసులు పరిష్కరించినట్లు ఎక్సైజ్ సిఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కె.నిఖిత, లోక్‌అదాలత్ మెంబర్ ఆదినారాయణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

దర్శిలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శివశంకర్‌రెడ్డి

బైకును ఢీకొన్న కారు..
మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -పెద్ద దోర్నాల

బైకును కారు ఢీకొన్న ఘటనలో ఓ మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కర్నూలు– గుంటూరు రహదారిలోనే జమ్మిదోరాల సమీపంలో శనివారం చోటు చేసకుంది. అందిన వివరాల ప్రకారం... దూదేకుల యాసిన్, వెంకట మాధురి బైకుపై చిలకలూరిపేట నుంచి శ్రీశైలం వెళ్లారు. తిరిగి చిలకలూరిపేట వెళుతుండగా మధ్యలో కారు ఢీకొంది.ఈ ప్రమాదంలో మాధురి కాలు నుజ్జు నుజ్జు అయ్యింది. క్షగాత్రురాలిని ఆటో దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి

అదుపు తప్పి అశోక్ లేలాండ్ వాహనం బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటన మండలంలోని పెద్ద కండ్లగుంట– కొండపి గ్రామాల మధ్య రెండో కిలోమీటరు రాయి మలుపు వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం .. అశోక్ లేలాండ్ వాహనం పెద్ద కండ్లగుంట నుంచి కొండపి వైపు వస్తుంది. డ్రైవర్ వేగాన్ని నియంత్రించే క్రమంలో వాహనం అదుపు తప్పి ఫల్టీలు కొడుతూ పొలాల్లోని చెట్టుకు ఢీకొని ఆగిపోయింది. దీంతో డ్రైవర్‌గాయాలయ్యాయి. క్షగాత్రుడికి కొండపిలోని ఆర్ఎంపి వైద్యుడి వద్ద ప్రథమ చికిత్స చేయించారు.అనంతరం మెరుగైన వైద్యం ఒంగోలులోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించారు.

నివాళులర్పిస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ

మాలకొండయ్యకు దద్దాల నివాళి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని డిజి.పేట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మల్లె బోయిన నడిపి మాలకొండయ్య మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో డిజిపేట ఎంపిటిసి మిథికాల ప్రభావతి గురవయ్య, బోయమడుగు ఎంపిటిసి బైరెడ్డి తిరుపతిరెడ్డి, రేగలగడ్డ పెదనరసింహులు, చిననరసింహులు, వాడ లక్ష్మిరెడ్డి, బత్తుల మాలకొండయ్య, ఆదినారాయణ ఉన్నారు.

నివాళులర్పిస్తున్న డాక్టర్ మాదాసి వెంకయ్య

నరసారెడ్డికి మాదాసి నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం ఉప్పలపాడు గ్రామ వైసిపి అధ్యక్షుడు వాకా శ్రీకాంత్ రెడ్డి బాబాయి వాకా నరసారెడ్డి దశదిన కర్మ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యుడు డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొని నరసారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు బచ్చల కోటేశ్వరరావు, వాకా రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎఎస్ఐ జిలానిబాషా

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి పామూరు

బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌ను చేద్దామని ఎఎస్ఐ జిలాని బాషా అన్నారు. స్థానిక వివేక జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ గోళ్ల. పద్మజ, స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వాహాల నిర్మూలన, శక్తి యాప్, సైబర్ మోసాల నివారణపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్ఐ జిల్లాని బాషా మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం గురించి వివరించారు. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

పంచాయతీ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-దర్శి : తూర్పువీరాయపాలెం పంచాయతీలో స్వీపర్‌గా పనిచేస్తున్న గుండాల ప్రసాద్ (52) గుండెపోటుతో మరణించాడు. ఆయన మృతదేహాన్ని బహుజన దళిత నాయకులు అట్లూరి రామారావు, జనరాజుపల్లి యలమంద శనివారం సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ రోడ్డుపై నడిచేదెలా..?

- అధ్వానంగా మెట్లవారిపాలెం రోడ్డు
- రాకపోకలకు ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-పిసిపల్లి

ఆ గ్రామానికి రాకపోకలు సాగించాలంటే అవస్థలు తప్పవు.పెద్ద ఇర్లపాడు ఆర్అండ్ బి రోడ్డు నుంచి మెట్లవారిపాలెం గ్రామానికి సుమారుగా రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇది మట్టిరోడ్డు . రోడ్డుకు ఇరువైపులా అంచుల వెంబడి కొంచెం మట్టి తోలారు. వర్షం పడితే నీరు మొత్తం రోడ్డు మీదకు చేరుతుంది. దీంతో అవస్థలు పడుతున్నారు. మెట్లవారిపాలెంలో ఎక్కువమంది పశువులు మేపుకుంటారు. గ్రామం నుంచి పెద ఇర్లపాడుకు ఏదో ఒక పని నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గ్రామంలో దుకాణాలు కూడా లేవు. టీ తాగాలన్న, టిఫిన్ చేయాలన్న, నిత్యవసర వస్తువులు కావాలన్నా పెద ఇర్లపాడు వెళ్లాల్సిందే. తారు రోడ్డు వరకు సౌకర్యం ఉన్నప్పటికీ, గ్రామం లోపలికి వచ్చే మట్టి రోడ్డుపై నీరు నిలబడుతోంది. బైకుపై పశువులకు గడ్డి తెచ్చుకోవాలన్నా బురదలోనే రాకపోకలు సాగించాల్సి వస్తుంది. ప్రతిరోజూ ఇబ్బందులు తప్పడం లేదు..గత ప్రభుత్వ హయాంలో రహదారిలోని చప్టాపై పెద్ద గోతి పడింది. అప్పట్లో ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే స్వచ్ఛందగా మరమ్మతులు చేసుకున్నారు.. రహదారిలో వీధిలైట్ల సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అధ్వానంగా తయారైన మెట్లవారిపాలెం రహదారి

నవోదయ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆవర తరగతిలో ప్రవేశానికి శనివారం ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంఇఒ కత్తి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 400 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యాయి. ఎస్ఐబి.మహేంద్ర ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కొండపి : జవహర్ నవోదయలో ఆరవ తరగతికి ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 245 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో 120 మంది 86 మంది విద్యార్థులు హాజరయ్యారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 176 మంది విద్యార్థులకు గానూ 159 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ యం.వెంకటేశ్వర్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండ చర్యలు చేపట్టారు.

దొనకొండ : నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో చేరేందుకు శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తర్లుబాడు, మార్కాపురం తదితర మండలాలకు చెందిన 264 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాల్సి ఉంది. 187 మంది హాజరయ్యారు. 77 మంది గైర్హాజరయ్యారు. పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు పరీక్షల చీఫ్‌గా వ్యవహరించారు.

మెటీరియల్ అందజేస్తున్న ఎంఇఒలు, యుటిఎఫ్ నేతలు

యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

విద్యాభివ ృద్ధిలో యుటిఎఫ్ కీలకమైనదని ఎంఇఒ ఆర్ శోభా చందు, జి శేషు గోపాలం అన్నారు. యుటిఎఫ్ రూపొందించిన 10వ తరగతి మోడల్ పేపర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా ప్రభుత్వ విద్యా రంగ అభివ ృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతుందని పేర్కొన్నారు. నిజాంపట్నం, అడవులదీవి జిల్లా పరిషత్ ఉననత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు దాతలు శిఖినం శ్రీనివాసరావు, రాంబాబు సహకారంతో మోడల్ పేపర్స్ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి శివన్నారాయణ, ఎం సాంబశివరావు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య, మండల అధ్యక్షులు వై శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు రాజభూషణం, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డి హరిబాబు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవికుమార్, పివి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న అనగాని శివప్రసాద్

మొక్కలు నాటడం ప్రారంభం

ప్రజాశక్తి - నగరం

రోడ్ సైడ్, కెనాల్ ప్లాంటేషన్ ద్వారా నగరం పంచాయితి నుండి సజావారిపాలెం పంచాయతీ వరకు రోడ్డుకు ఇరుపక్కల 8కిలోమీటర్ల మేర 4వేల మొక్కలు, నగరం కాల్వకట్ట నుండి అద్ధంకివారిపాలెం వరకు వెయ్యి మొక్కలు కలిపి 5వేల మొక్కలు నాటే కార్యక్రమం మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, ఎంపిడిఒ బొర్రా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ ఎ వేణుగోపాల్

అధ్యాపక అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామక ృషా?రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. కాలేజీ అధ్యాపకులకు వరంగల్ నీట్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎ వేణుగోపాల్ అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అండ్ కోపో ఎటైన్‌మెంట్ ప్రాసెస్ గురించి అవగాహన కల్పించినట్లు కళాశాల పిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ ఎ వేణుగోపాల్ కో పో ఎటైన్‌మెంట్ ఎలా చేయాలో వివరంగా తెలియేజేశారు. కార్యక్రమాన్ని కళాశాల ఇంటర్నల్ క్వాలిటి ఎస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. అధ్యాపకులు అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్‌పై శిక్షణ పొందటం వలన విద్యార్థి నైపుణ్యాలు మరింతగా మెరుగుపర్చే మెళుకువలు నేర్చుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎస్‌టి హాస్టల్ నిర్వహణపై ఎమ్మెల్యే ఆగ్రహం

భోజనం సక్రమంగా పెట్టడం లేదని నరేంద్రవర్మ ఎదుట విద్యార్థుల ఆవేదన

ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

గిరిజన సంక్షేమ వసతి గ ృహంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం పెట్టడం లేదని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ఎదుట వసతి గ ృహం ప్రిన్సిపల్ సోమయ్యపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని స్టువర్టుపురంలో గిరిజన సంక్షేమ వసతి గ ృహాన్ని ఆయన ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం అన్నం పెడుతున్నారాని ఆయన నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆయన ద ృష్టికి తెచ్చారు. రోజూ కోడి గుడ్డు పెట్టడం లేదని తెలిపారు. ఇప్పటి వరకు స్వీట్ అసలు పెట్టలేదని చెప్పారు. ఈ సందరరేగా నరేంద్ర వర్మ విలేకరులతో మాట్లాడుతూ చాలీ, చాలకుండా భోజనం పెడుతున్నారని విద్యార్థులు తమ వద్ద వాపోయారని తెలిపారు. చిన్న పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినా గిరిజన సంక్షేమ వసతి గ ృహం ప్రిన్సిపల్ సోమయ్య పట్టించుకోకపోవడంపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. చిన్న పిల్లలకు స్నాక్స్, స్వీట్, రాగి లడ్డు అసలు పెట్టడంలేదని, మిగిలిన ఆహారం చాలీ, చాలకుండా పెడుతున్నారని విద్యార్థులు చెప్పారని అన్నారు. ప్రిన్సిపాల్ తోపాటు అక్కడ వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద ృష్టికి తీసికెళతామని తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు చుండూరుపల్లి శివ, నిజాం, స్టువర్టుపురం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న నరేంద్రవర్మ

ఎన్నికల సమరానికి సిద్ధం కావాలి

కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

రానున్న స్థానిక ఎన్నికలు సమర్థ వంతంగా ఎదుర్కొనేదుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఎంఎల్ఎ కొండయ్య కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆయన మాట్లాడారు. రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఘన విజయం సాధించాలంటే ఇప్పటి నుంచే గ్రామం, వార్డు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో కార్య కర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని అన్నారు. ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత కార్య కర్తలపై ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలు ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచే యాలని సూచించారు. ఇకపై పార్టీ క్రమశిక్షణ, ఐక్యత ను పాటిస్తూ అంతర్గత విభేదాలకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని కోరారు. యువత, మహిళల పాత్ర మరింత పెంచుతూ చురుకైన భాగస్వా మ్యం కల్పించాలని అన్నారు. చీరాల అభివ ృద్ధి, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యతని చెప్పారు. సమావేశంలో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, మండలం అధ్యక్షులు గంజి

సమావేశంలో మాట్లాడుతూన్న ఎమ్మెల్యే కొండయ్య

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల్లో 1974-79 నాటి విద్యార్థులు, గురువుల ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని నిర్వాహకులు తూనుగుంట్ల రమేష్, తూనుగుంట్ల మల్లికార్జునరావు (చినబాబు) శనివారం తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అప్పటి ఐదేళ్ల కాలంలో విద్యనభ్యసించి వివిధ ప్రాంతాల్లో ఉన్నప్పటికీ బాల్యమిత్రులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అప్పటి గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వచనాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 5గంటల వరకు 'మన విద్యాలయం, మన విశ్వాలయం, మన గురువులు, మన మార్గదర్శకులు, మన పాఠశాల, మన స్నేహశాల'లో గత స్మృతులు గుర్తుతెచ్చుకొని వర్తమానాన్ని వర్ణించి, ఆస్వాదిద్దామని, ఆనందించి, ఆనందాన్ని పంచుకుందామని వివరించారు. పూర్వ విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

టి రమేష్

మల్లికార్జునరావు

అథ్లెటిక్స్‌లో శ్రీనివాసరావుకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

ఎపి స్టేట్ 7వ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో50 నుండి 55 ఏళ్ల విభాగంలో 5 కిలోమీటర్ల పరుగు పందెంలో బాపట్లకు చెందిన బండి శ్రీనివాసరావు ద్వితీయ స్థానంలో నిలిచారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం నిర్వహించిన పరుగు పందెంలో విశాఖపట్నంకు చెందిన కరుణాకరరావు మొదటి స్థానంలో నిలిచారు. బాపట్లకు చెందిన జేమ్స్ సాంబశివరావు త ృతీయ స్థానంలో నిలిచినట్లు అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యనిర్వాహక కార్యదర్శి నజీర్ తెలిపారు. వివిధ విభాగాల్లో నిలిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు లాల్ వజీర్ పాల్గొన్నారు.

ద్వితీయ బహుమతి అందుకుంటున్న బండి

జాతీయ ఎన్‌సిసి క్యాంపుకు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

రాజస్థాన్ రాష్ట్రం జైసల్మేర్‌లో 13 రోజుల పాటు నిర్వహించిన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో బాపట్ల వ్యవసాయ కళాశాల ఎన్‌సిసి విద్యార్థిని టి వర్షిత ప్రతిభ కనబరిచినట్లు కళాశాల అసోసియేట్ డీన్ పీ ప్రసూనరాణి శనివారం తెలిపారు. అక్కడ జరిగిన క్యాంపుకు 22 (ఎ) బిఎన్, తెనాలి యునిట్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ నుండి ఎంపిక చేసిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఇంటిగ్రేషన్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పోటీలో చురుకుగా పాల్గొని వర్షిత తన ప్రతిభ కనబర్చిందని అన్నారు. అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ వినయ్ కుమార్ వర్షితను అభినందించారు. జాతీయ స్థాయిలో ఎన్‌సిసి క్యాంపులో పాల్గొనడంతో మరెన్నో కొత్త విషయాలు తెలిశాయని ఆమె చెప్పారు. కొత్త ప్రదేశాలు సందర్శించి వాటి విశిష్టత తెలుసుకున్నానని పేర్కొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థిని వర్షిత

అన్నదానంకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దాతలు

నిత్యాన్నదానంకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో నిత్య అన్నదాన పథకానికి ఒంగోలు చెందిన సూదన గుంట వెంకట సుధాకర్, శర్వాణి దంపతులు, విశ్రాంత ఉద్యోగులు నగర్ల వెంకట రామయ్య, విజయలక్ష్మి దంపతులు రూ.50 వేల విలువచేసే వెండి సామాన్లతో పాటు రూ.10వేలు, ఆలా వెంకట్రావు, కల్పన కుటుంబ సభ్యులు హరిచందన రూ.70వేల విలువచేసే ఇత్తడి హుండీ, ఒంగోలు పట్టణానికి చెందిన అరిగ వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమార్తె శ్రీదేవి స్వామి వారి నిత్య అన్నదాన పథకానికి రూ.10వేలను ఆలయ పాలక మండలి అధ్యక్షుడు చుండూరు మురళి సుధాకరరావుకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.

సర్వేయర్‌కు పరామర్శ

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని వల్లాపల్లికి చెందిన సర్వేయర్ రాజశేఖరరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి అనారోగ్యంతో శనివారం మ ృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దారు రవి నాయక్ వల్లాపల్లిలోని రాజశేఖరరెడ్డి నివాసానికి వెళ్లి సుబ్బారెడ్డికి నివాళి అర్పించారు. రాజశేఖరరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజశేఖరరెడ్డి కూకట్లపల్లి గ్రామ సర్వేయర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ముక్తినూతలపాడులో పేదల భూఆక్రమణ

జాతీయ రహదారిపై బైఠాయింపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నివేశిత స్థలాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలులో పేదలు భూ పోరాటానికి దిగారు. శనివారం నాడు నగర పరిధిలోని ముక్తినూతలపాడులోని భూమిని ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు చెందిన వందలాది మంది పేదలు ఆక్రమించి.. ఎర్రజెండాలు పాతారు. అడ్డుగా ఉన్న చెట్లు, రాళ్లు తొలగించి భూమిని చదును చేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది ఆగమేఘాల మీద ఘటనాస్థలానికి చేరుకొని.. స్థలాన్ని ఖాళీ చేయాలని హెచ్చరించారు. పేదలు ఇందుకు నిరాకరించడంతో పోలీసులు వారిని అక్కడి నుంచి బలవంతంగా తరలించేందుకు ప్రయత్నించగా సిపిఐ నాయకులు-పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. పేదల పట్ల అధికారులు, పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ మహిళలు జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. సమస్య పరిష్కారానికి తహశీల్దార్ కార్యాలయానికి రావాలని అధికారులు కోరడంతో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహశీల్దార్ పి.మధుసూదనరావు, రెవెన్యూ అధికారులు సిపిఐ నాయకులతో చర్చలు జరిపారు.

ముక్తినూతలపాడులో భూమిని చదును చేస్తున్న పేదలు

సిపిఐ నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ఇంటి స్థలం లేని పేదల జాబితా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ,కళ్యాణ మండపాలు, పెట్రోల్ బంకులు, హాస్పిటళ్ల నిర్మాణాల కోసం భూములు ఆక్రమిస్తే స్పందించని అధికారులు, పోలీసులు పేదలు ఇళ్ల స్థలాల కోసం వస్తే దౌర్జన్యానికి దిగడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తామని ఇచ్చిన హామీని గత రెండేళ్లుగా నెరవేర్చలేదని విమర్శించారు. ఆక్రమించిన భూముల్లోనే పేదలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు నాయకత్వం వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రామకష్ణ, మౌలాలి, సాలర్, నల్లూరి మురళి, ఎం విజయ, ముత్తన అంజయ్య, దాసరి అంజయ్య, సుబ్బారెడ్డి, నూనె జగన్మోహన్‌రావు, ప్రభాకర్, అనంతలక్ష్మి, కట్టా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఫలితాలే లక్ష్యం

అడిషనల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర మూల్యాంకనమే కీలకమని పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ.సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. శనివారం రాత్రి ఒంగోలులోని పీజీఆర్ఎస్ హాల్లో ఒంగోలు, కొండపి, సంత నూతలపాడు నియోజకవర్గాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలన్నింటిలో జీఎఫ్ఎల్ఎన్ (గ్రేడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం సక్రమంగా అమలవ్వాలని, అదే సమయంలో పదో తరగతికి సంబంధించిన వందరోజుల యాక్షన్ ప్లాన్‌ను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రతిరోజూ పరీక్షలు నిర్వహించి, వాటి మార్కులను మరుసటి రోజునే 'లీప్ అప్' యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి ఏ.చంద్రమౌళీశ్వరరావు, డీసీఈబీ సెక్రటరీ మర్రిబోయిన శ్రీనివాసులు, ఎంఈఓలు టి.కిషోర్‌బాబు, పి.నాగేంద్రవదన్ తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడో సారి..

'జిఎంఆర్' కు 'బెస్ట్ ఎక్సలెంట్' అవార్డు

ప్రజాశక్తి-మార్కాపురం

అవార్డుతో జిఎంఆర్ స్కూల్ అధినేతలు

మార్కాపురం పట్టణంలోని తర్లుపాడు రోడ్డులోని 'జిఎంఆర్ స్కూల్' నాణ్యమైన విద్యను అందించడంలో పోటీ పడుతోంది. మౌలిక వసతులతో పాటు విద్యా బోధనలో యాజమాన్యం రాజీపడటం లేదు. ఆ పాఠశాల విద్యార్థుల్లో పోటీ పరీక్షల్లో రాణించేలా తీర్చిదిద్దడం జరుగుతోంది. రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న జిఎంఆర్ విద్యా సంస్థ ఈ పాటికే ఎన్నో అవార్డులు, ప్రశంసలతో ప్రత్యేక గుర్తింపు పొందింది.

హైదరాబాద్‌లోని బ్రెయిన్ ఫీడ్ సంస్థ పాఠశాలలను ప్రోత్సహించేందుకు తెలుగు రాష్ట్రాల్లో సర్వేలు నిర్వహించడం జరుగుతోంది. పాఠశాలల్లో విద్యా బోధన, ఉత్తీర్ణత శాతం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటోంది. ఆ విధంగా రాణిస్తున్న పాఠశాలల యాజమాన్యాలను మరింతగా ప్రోత్సహించేలా సర్వేపల్లి రాధాకృష్ణ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డుతో ఏటా సత్కరించడం జరుగుతోంది. ఈ ఏడాది 2025-26 సంవత్సరానికి గానూ మార్కాపురంలోని జిఎంఆర్ స్కూల్‌ను బెస్ట్ ఎక్స్‌లెంట్ అవార్డుకు ఎంపికైనంది. ఈ అవార్డు దక్కడం వరసగా ఇది మూడవ సారి. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బెస్ట్ ఎక్సలెంట్ అవార్డులను బ్రెయిన్ ఫీడ్ సంస్థ ప్రతినిధుల ద్వారా జిఎంఆర్ స్కూల్ కరస్పాండెంట్ జివి మల్లికార్జునరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వప్న అందుకున్నారు. ఈ అవార్డుల ఫలితం తమ పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులదేనని జిఎంఆర్ స్కూల్ అధినేత మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ భూములను ఆక్రమించే అధికారం ఎవరికీ లేదని, ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న తెలిపారు. ఒంగోలు తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒంగోలు మండల పరిధిలోని ముక్తినూతలపాడు, సర్వే నెంబర్ 186లో సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో కొందరు ప్రజలు అనధికారికంగా గుడిసెలు వేస్తున్నారన్న సమాచారంతో తాను , డీఎస్పీ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఆక్రమణలను ఆపామన్నారు. ఆ స్థలం ఎన్ఎస్‌పికి చెందిన ప్రభుత్వ భూమి అని తెలిపారు. ఆక్రమణల విషయంపై సిపిఐ నాయకులతో చర్చలు జరిపామన్నారు. పట్టణంలో ఎవరికైనా ఇంటి స్థలాలు లేకుంటే.. వారు సంబంధిత సచివాలయంలో అర్జీ పెట్టుకుంటే.. అర్హులైన వారికి ప్రభుత్వ భూములను గుర్తించి, పై అధికారులకు నివేదికలు పంపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. సర్వేనెంబర్ 186లో గల భూమి విషయంలో ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత ప్రతినిధులు ఈ నెల 17న రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో హాజరై.. వారి అనుమానాలు నివత్తి చేసుకోగలరని నోటీసులు ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ తహశీల్దార్ మదుసూదనరావు, ఆర్ఐ వెంకటరెడ్డి, సర్వేయర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

'ఉపాస్', 'సాయిశషిని' ఆధ్వర్యంలో

నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్, సాయిశషిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉదయం గుడ్లూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్స్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ పోకూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరంలో బీపీ, షుగర్, ఇసిజి, ఊపిరితిత్తుల సామర్థ్యం పరీక్ష (పిఎఫ్‌టి) ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. శిబిరానికి వచ్చిన వారికి హాస్పిటల్‌లో 15 రోజుల పాటు ఉచిత ఓపీ, నిర్ణీత పరీక్షలలో 50 శాతం రాయితీ అందజేస్తామని తెలిపారు.

సమస్యలు పరిష్కారానికే ప్రజాదర్బార్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమానికి వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా నాయకుల దష్టికి తీసుకువచ్చారు. ప్రజా దర్బార్‌లో గూడూరి ఎరిక్షన్‌బాబు బాధితుల సమస్యలను విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూవివాదాలు, పింఛన్లు, రోడ్లు, తాగునీరు, విద్యుత్, నివాస సమస్యలు తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను గమనించి, వాటిని సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించగా, మరికొన్ని అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చిట్యాల వెంగళరెడ్డి, నాయకులు మంత్రునాయక్ , కొత్తమాసు సుబ్రమణ్యం, వేగినాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎరిక్షన్‌బాబు

సమస్యల పరిష్కార దిశగా ప్రజాదర్బార్

ప్రజాశక్తి-గిద్దలూరు

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

ప్రజలు తమ సమస్యలను తెలిపి తక్షణ పరిష్కారం పొందడానికి ప్రజా దర్బార్ మంచి వేదిక అని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రజల దగ్గర వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరిం చడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివద్ధికి సంబంధించి ఎదురవు తున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలు ఇచ్చిన వినతులను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు.

విద్యార్థుల ప్రాజెక్టులను వీక్షిస్తున్న దృశ్యం

'శ్రీ గాయత్రి'లో

ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని సమతానగర్‌లో ఉన్న శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి రేస్ కాలేజ్ నుండి కాలేజి యాజమాన్యం, కరస్పాండెంట్స్ రాజశేఖర్, రమేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి.. ప్రాజెక్టులను సందర్శించారు. ఈ ప్రదర్శనలో ప్రైమరీ స్టూడెంట్స్ తయారుచేసిన బొమ్మల కొలువుల వర్ణమాల, సౌర కుటుంబం, పార్లమెంట్ మొదలైన సైన్స్ ప్రాజెక్ట్స్ అలరించాయి. హై స్కూల్ విద్యార్థులు తయారుచేసిన సెవెన్ వండర్స్, షిరిడి సాయిబాబా మందిరం, పంబన్ రైల్వే బ్రిడ్జి మొదలైన సైన్స్ ప్రాజెక్ట్స్ సందర్శకులకు అబ్బురపరిచాయి. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రామలక్ష్మి, ప్రైమరీ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, హైస్కూల్ ప్రిన్సిపల్ జగదీష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రాజీ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

లోక్‌అదాలత్‌లో..

భారీగా కేసుల పరిష్కారం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం కోర్టు ఆవరణలో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. జిల్లా ఆరవ అదనపు జడ్జి ఎం శుభవాని, సీనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి ఎం బాలాజీలు ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించారు. ఈ సందరరేగా వివిధ రకాల కేసులు 1950 కుదుర్చుకోవడం జరిగింది. ఇందులో మోటార్ వెహికల్ కేసులు ఏడు, సివిల్ కేసులు 19, భరణం కేసులు ఆరు, వివాహ సంబంధ కేసులు రెండు, చెక్ బౌన్స్ కేసులో 15, ఎక్సైజ్ కేసులో 60, పెట్టి కేసులు 1800 ఉన్నాయి. నాలుగు బెంచీలుగా ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బెంచ్ సభ్యులుగా వ్యవహరించిన న్యాయవాదులు బి కాశయ్య, బేగం కరీమున్నీసా, జహీర్ సలాం, దారా సురేష్, టి వెలుగొండయ్య, ఎస్సిహెచ్ సైదులు నాయక్ వ్యవహరించారు.

గ్రామాభివృద్ధిలో ఎంపిటిసి, సర్పంచులే కీలకం

ప్రజాశక్తి - ఇంకొల్లు

గ్రామాల అభివృద్ధిలో ఎంపిటిసిలు, సర్పంచులదే కీలక పాత్రని పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ బండారు అనూష అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల వద్ద నిల్వ ఉన్న సెనగల తోపాటు రాబోయే పంట శనగలు కూడా మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఎంఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా సర్పంచులు, ఎంపీటీసీలు పర్యవేక్షించాలని కోరారు. డిప్యూటి తహశీల్దారు రత్నకుమారి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన వివిధ ధృవీకరణ పత్రాలు మీసేవ, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులకు రేషన్ సరుకులు ఇస్తున్నట్లు తెలిపారు. నివేశన స్థలాలు లేనివాళ్ల ధరకాస్తు చేసుకుంటే పరిశీలించి స్థలాలు మంజూరు చేస్తామని అన్నారు. పూసపాడు, ఇడుపులపాడు, పావులూరు గ్రామాల్లో రి సర్వే జరుగుతుందని తెలిపారు. రీ సర్వేలో రైతుల భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ జెఇ జ్యోతి మాట్లాడుతూ పూసపాడు, నాగండ్ల, గంగవరం గ్రామాల్లో ఇంటింటికి కొళాయి ఏర్పాటు పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామాలను మరుగుదొడ్లు లేని గ్రామాలుగా అభివృద్ధి చేయాలని, మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని తెలిపారు. సూదివారిపాలెం సర్పంచి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నక్కలపాలెం, సూదివారిపాలెం, నాగాండ్ల మూడు గ్రామాలకు కలిపి ఒకే విఆర్ఓ ఉండటం వల్ల పనులకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏ గ్రామానికి ఆ గ్రామం విఆర్ఓను ఏర్పాటు చేయాలని కోరారు. హౌసింగ్ ఏఈ నటరాజు మాట్లాడుతూ మండలంలో 1038 ఇల్లు నిర్మాణానికి మంజూరు కాగా వాటిలో 220 ఇల్లు మాత్రమే ఎప్పటికి పూర్తయినట్లు తెలిపారు. 820 గృహాలు వివిధ స్థాయిల్లో ఉన్నట్లు తెలిపారు. పీఎం ఆవాస్ యోజన పథకం కింద ప్రస్తుతం లబ్ధిదారులకు రూ.5వేలు మంజూరు చేశామని తెలిపారు. కొత్తవి కూడా మంజూరవుతాయని తెలిపారు. ఐకెపి ఏపిఎం బి అనురాధ మాట్లాడుతూ మండలంలో ఈ ఆర్థిక సంవత్సరం రూ.15 కోట్లపైన రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. పీఎంఈఎఫ్ పథకం ద్వారా నిరుద్యోగులకు రూ.2లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు ఇవ్వనట్లు తెలిపారు. రైతులు పొలాల్లో తీసిన ఎన్ఆర్జిఎస్ నీటి కుంటల్లో కొరమీను పిల్లలను పెంచే పథకం చేపడుతున్నట్లు తెలిపారు. రుణాల బకాయిలు లేకుండా చెల్లించాలని అన్నారు. సిడిపిఓ సులోచన రాణి మాట్లాడుతూ ఆధార్ లేని వాని గుర్తిస్తున్నట్లు తెలిపారు బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. పశు వైద్య శాఖ అధికారి గొర్రెలకు బొబ్బ, వేపుకు టీకాలు, పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. రైతులు జీవాలు, పశువులకు వ్యాధినిరోధక టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఎంపిడిఒ జి శ్రీనివాసరావు, ఈఓఆర్డి సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పర్చూరు ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు

విద్యుత్ లైన్‌మెన్ మృతి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండల కేంద్రమైన ముండ్లమూరు లైన్ మ్యాన్‌గా పనిచేస్తున్న పూసపాటి మధు (46) శనివారం గుండె పోటుతో మృతి చెందారు. మండలంలోని స్వగ్రామమైన మారెళ్ళలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గుండెపోటుతో అకాల మరణం చెందటంతో భార్య, పిల్లలు, బంధువులు బోరున విలపిస్తున్నారు. మధు మృతదేహానికి విద్యుత్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు పిపి వెంకటరెడ్డి, సెక్రటరీ బి శ్రీనివాసరావు, ఎల్ఐ ఎస్ సాంబయ్య, లైన్ మాన్లు పివిఆర్ ఆంజనేయులు, సోమ్లా నాయక్, కోటేశ్వరరావు తదితరులు పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలో వాలి బాల్ ప్రీమియర్ లీగ్ పోటీలు గత ఆదివారం ముగిశాయి. పోటీల్లో యడ్లపాడు కెఎఫ్‌సి యూత్ జట్టు కెప్టెన్ యస్వంత్ ప్రధమ, వేటపాలెం విటిఎం యూత్ కెప్టెన్ ప్రశాంత్ ద్వితీయ, చిలకలూరిపేట టిఎంపి కెప్టెన్ అరుణ్ తృతీయ స్థానాలు గెలుపొందినట్లు క్రీడల నిర్వాహణ సలహా కమిటీ సభ్యులు విజయ, నాగేశ్వరరావు, రామారావు తెలిపారు. విజేతలకు రైతు సంఘం సీనియర్ నాయకులు ఎన్ రంగారవు, పంచాయితీ రాజ్ మాజీ సూపరిండెంట్ ఇంజనీర్ చిన్నకేశరావు, బహుజన నాయకులు చిన నాగేశ్వరరావు, ద్రోణదుల, యనమదల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జె పోతురాజు, జి శ్రీనివాసరావు, చిలకలూరిపేటకు చెందిన ఎస్ రవి అందజేస్తారని సలహా కమిటీ సభ్యులు తెలిపారు.

వివేకానంద కాలనీలో హ్యాపీ సండే

ప్రజాశక్తి - బాపట్ల

పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించే సండే - సందడి, ఆరోగ్యం - ఆనందం కార్యక్రమాన్ని ఈ ఆదివారం పట్టణంలోని 23వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్కులో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి శనివారం తెలిపారు. ప్రతి ఆదివారం రథం బజార్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఈసారి వివేకానంద కాలనీ పార్కులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు, పిల్లలు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.



క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - చీరాల

రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్తంగా స్థానిక రోటరీ సామాజిక భవనంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాల్లో భాగంగా శనివారం 7వ రోజు క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి 145 మంది విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ మాస్టర్ దోగుపర్తి వెంకట సురేష్, వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామకృష్ణ, శివాంజనేయ ప్రసాద్, రమేష్ బాబు, మురళీమోహన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు మాట్లాడారు. ప్రతి సంవత్సరం రోటరీ యువజన వారోత్సవాలు నిర్వహిస్తుననట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లోని విద్యార్థులకు బహుష ప్రయోజనాలు కలిగిన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు విద్యార్థుల్లో పోటీ తత్వాని పెంచుతాయని అన్నారు. దీనితోపాటు విద్యార్థుల్లో నైపుణ్యం, సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులను పోటీలపట్ల ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, ఎంవి రామారావు, ఎస్‌విస్వామి, కోదండరామ్, గుద్దంటి రమేష్ బాబు, బాల వెంకటేశ్వరరావు, జివై ప్రసాద్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

బధిరుల విద్యకు తోడ్పాటు అందిస్తాం

ఎంఎల్ఎ వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

బధిర విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అనేక పధకాలు అమలు చేస్తుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ప్రభుత్వంతోపాటు స్వఛరేద సంస్థలు కూడా తోడ్పాటు ఇవ్వాలని కోరారు. మండలంలోని వెదుళ్ళపల్లి బధిరుల ఆశ్రమ పాఠశాలలో బధిర విద్యార్థుల సౌకర్యం కోసం రాయల్ మెరైన్ కంపెనీ ద్వారా నరేంద్ర వర్మ తమ సొంత నిధులు రూ.6 లక్షలతో 90 మంచాలు బధిరుల ఆశ్రమ పాఠశాలకు శనివారం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వినికిడి శక్తి లేక మాట్లాడలేని బధిర విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మంచాలు సమకూర్చినట్లు తెలిపారు. బధిరుల పాఠశాల అభివృద్ధికి స్వఛరేదంగా దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిఎస్ రజియా, టిడిపి నాయకులు చుండూరు పల్లి శివ, నిజాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బధిర విద్యార్థులతో ఎంఎల్ఎ నరేంద్రవర్మ

దళితుడిపై పెత్తందారుల దాడి

ప్రజాశక్తి - వేమూరు

ధాన్యం లోడుతో వచ్చిన ట్రాక్టర్ గోడకు తగలడంతో దళితుడైన ట్రాక్టర్ డ్రైవర్‌పై అగ్రవరాలకు చెందిన వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘనంగా శనివారం చూండురు మండలం వలివేరులో శనివారం చోటుచేసుకుంది. గ్రామనికి చెందిన పందిపాటి రెడ్డయ్య రోజువారి పనిలో భాగంగా పొలంలో హార్వెస్టర్ల ద్వారా వచ్చిన ధాన్యం బస్తాలు గ్రామంలోని రైతు కుర్రే అప్పిరెడ్డి గోదాముకు తీసుకొచ్చాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ టక్కు వెనుక భాగం అప్పిరెడ్డి ప్రహరీ గోడకు తగిలింది. దీంతో ఆగ్రహించిన అప్పిరెడ్డి దళితుడైన డ్రైవర్ రెడ్డయ్యపై అప్పిరెడ్డి, అతని కుమారుడు సందీప్ కోపంతో కులం పేరుతో దూషిస్తూ అమానుషంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో రెడ్డయ్య చేతి చిటికన వ్రేలు విరిగిపోయింది. చాతిలో తీవ్రమైన నొప్పులతో ఇబ్బందిగా ఉన్నట్లు బాధితుడు వాపోయాడు. విరిగిపోయిన చేతి చిటికెన వ్రేలుకు వైద్యులు ఆపరేషన్ చేయాలని సూచించినట్లు బాధితుడు తెలిపాడు. అగ్ర కుల పెత్తదారుల దాడి ఘటనలో గాయపడిన పందిపాటి రెడ్డియ్య తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ధాన్యం లోడుతో ఉన్న ట్రాక్టర్ వెనుక భాగం గోడకు తగిలినంత మాత్రాన కులం పేరుతో దూషించటం, విచక్షణా రహితంగా చేతి వేళ్ళు ఇరిగే విధంగా కొట్టి గాయపర్చిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని బాధితుడు రెడ్డియ్య కోరాడు.

వైద్యశాల్లో చికిత్స పొందుతున్న బాధితులు

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - బల్లికురవ

అద్దంకి, నార్కెట్‌పల్లి రాష్ట్రీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. రహదారి విస్తరణ పనులు కొనసాగుతుండగా గ్రామానికి చెందిన ఏటి సంపూర? రోడ్డు దాటే క్రమంలో రాజస్థాన్‌కు చెందిన కంటైనర్ లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆమె త్రుటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకుంది. సంఘటనలో గాయపడ్డ ఆమెను గ్రామస్తులు రహదారి భద్రత అంబులెన్స్‌లో నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. గ్రామస్తులు రహదారిపైకి చేరి ఆందోళన చేపట్టారు.

మహిళను ఢీ కొట్టిన లారీ

ఘనంగా ఈశ్వరీదేవి ఉత్సవాలు

ప్రజాశక్తి- పంగులూరు

స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వేంచేసిన ఈశ్వరి దేవి ఆరాధన ఉత్సవం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందరరేగా భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ప్రధాన పూజారి మురికిపూడి ఓంకారశర్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తక్కెళ్ళపాటి నాగేంద్రప్రసాద్, గౌరవ అధ్యక్షులు తక్కెళ్ళపాటి రామకృష?, ఉపాధ్యక్షులు మేడూరి శ్రీహర్ష, మచ్చ రామాంజనేయులు, కోటపాటి శ్రీనివాసులు, తక్కెళ్ళపాటి సుబ్రహ్మణ్య చారి, కోటపాటి అవినాష్ పాల్గొన్నారు.

17న పెన్షనర్ల దినోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల దినోత్సవం ఈ నెల 17న స్థానిక భాగ్యనగర్ నాల్గవ లైనులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సభాధ్యక్షులుగా అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, సభాహ్వానం నిమ్మరాజు నాగేశ్వరరావు నిర్వహిస్తారని తెలిపారు. వారణాసి రఘురామశర్మ సమన్వయం చేస్తారని తెలిపారు. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ టి కృష?య్య, ప్రధాన కార్యదర్శి కరి కమలేశ్వరరావు, కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ఎస్టిఓ షేక్ అబ్దుల్ ఖాధర్, గౌరవాధ్యక్షులు కె దేవసహాయం, కె ఝాన్సిలక్ష్మీ, గ్రానైట్ వ్యాపారులు హాజీ సయ్యద్ మౌలాలి, పూర్వాధ్యక్షులు షేక్ మస్తాన్, మారం కోటేశ్వరరావు, నర్రా గోపాలరావు హాజరవుతారని తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ మక్కెన వెంకటేశ్వర్లు, జాగర్లమూడి శ్రీనివాసరావు నివేదికలు సమర్పిస్తారని తెలిపారు. సీనియర్ సభ్యులకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు.

కేక్ కటింగ్ చేస్తున్న వెంకటేష్ అభిమానులు

విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక సురేష్ మహల్‌లో ప్రముఖ సినీ నటులు, విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు వెంకటేష్ అభిమానుల ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అభిమానులు సురేష్ మహల్ మేనేజర్‌తో కలిసి కేక్ కట్ చేసి హీరో వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో వెంకటరావు, భాను, కోటి, అనిల్, లాజర్‌తో పాటు సురేష్ మహల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఆదివారం 14 డిసెంబర్ 2025

ఉమ్మడి ప్రకాశం ఖోఖో జట్ల ఎంపిక

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖో ఖో బాలుర జట్టు

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 19, 20, 21 తేదీల్లో స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల్లో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర ఖో ఖో పోటీలు, ఈనెల 24, 25, 26 తేదీల్లో కృషా? జిల్లా గుడివాడలో జరిగే రాష్ట్ర స్థాయి పురుషుల ఖో ఖో పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్లను శనివారం ఎంపిక చేసినట్లు ఖో ఖో సమాఖ్య ఉపాధ్యక్షులు మేకల సీతారామిరెడ్డి తెలిపారు. పురుషుల ఖో ఖో జట్టుకు 25 మందిని, బాలుర ఖో ఖో జట్టుకు 20 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు వి రఘుబాబు, రాష్ట్ర కార్యదర్శి కె హనుమంతరావు, జిల్లా ఉపాధ్యక్షులు సౌజన్య, జాయింట్ సెక్రెటరీ వై శ్రీనివాసరెడ్డి పాల్గొని జట్లను ఎంపిక చేశారు. అంతర్జాతీయ క్రీడాకారుడు ఎ శివనాగిరెడ్డి, పి శివారెడ్డి (రాచర్ల), కె రామారావు (చీరాల), జి అశోక్‌రెడ్డి (బూదవాడ), సోమశేఖరరెడ్డి (ముండ్లమూరు), కె శివ నాగరాజు (తూర్పు గంగవరం), ప్రభుదాస్ (బివై ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, చీమకుర్తి) పాల్గొన్నారని సీతారాంరెడ్డి చెప్పారు. ఈ జట్లకు ఈనెల 14న ఆదివారం నుండి పంగులూరులోని జూనియర్ కళాశాలలోని ఎస్ఆర్ఆర్ ఖో ఖో అకాడమీలో శిక్షణ జరుగుతుందని కార్యదర్శి హనుమంతరావు చెప్పారు. ఈ క్రీడాకారులకు క్రీడా దుస్తులు శ్రీ సూర్యశెట్టిపల్లి లాజిస్టిక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారావు ఆయన తండ్రి శెట్టిపల్లి చిన్న యోగయ్య పేరుతో బహుకరించినట్లు చెప్పారు.

పురుషుల జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

కె రామ్మోహన్రావు, ఎం ఫణి కుమార్, కె మహేష్, ఎ వీరాంజనేయులు, ఎం ప్రసాద్, ఎన్ శాలెం రాజు, ఆర్ సుధీర్, సిహెచ్ గణేష్, ఎస్ మహేష్, పి గోపి, జె వినయ్, ఎం మంత్రు నాయక్, ఎస్‌కె అహ్మద్, ఐ ఏలియా, ఎస్‌కె ఆలీ నవాజ్, ఎన్ అజయ్, ఎస్ రమేష్, కె వెంకట్రావు, వి సిద్దు ప్రసాద్, సి నరసింహ, యు వెంకటేష్, డి భాను ప్రకాష్, ఎస్‌కె షాకీర్ హుస్సేన్, పి శివారెడ్డి, ఎం ప్రవీణ్ ఎంపికయ్యారు.

బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

సిహెచ్ బాజీ బాబు, డి వినయ్, ఎం గణేష్, బి తిరుమల, జె ఎల్లప్ప, ఎం ఆంజనేయులు, ఎల్ వీరేంద్ర, పి నరేష్, ఎన్ భరత్ కుమార్, ఎస్ మహేష బాబు, ఐ ప్రవీణ్ రెడ్డి, ఎస్ లక్ష్మణరావు, ఎం కేశవ, సి శివప్రసాద్, కె మోహన్ రావు, వి సాయి చరణ్, వి నంద కిషోర్, కె మారుతీరెడ్డి, జి శివ, వి రాజేష్ ఎంపికయ్యారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖో ఖో పురుషుల జట్టు

నూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం

వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎన్ఆర్ అండ్ పిఎం ఉన్నత పాఠశాల మైదానం నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష?, వైస్ ప్రెసిడెంట్స్ గొడవర్తి సుధాకరరావు, చుండూరి శ్రీనివాసరావు, సెక్రటరీ చారగుళ్ళ గురుప్రసాద్, జాయింట్ సెక్రటరీలు శ్రీరాం చెంగలరాయుడు, గెల్లి తుకారాం, కోశాధికారి గ్రంధి నారాయణమూర్తి, జాలీ వాకర్ గుర్రం బధిరినాధ్‌తోపాటు 15 మంది కార్యవర్గ సభ్యులు, గౌరవ సలహాదారులు ఎ నాగవీరభద్రాచారి, శీరాం రమేష్, వలివేటి మురళీకృష?, దోగుపర్తి వెంకట సురేష్ నియమితులు అయ్యారు. కార్యక్రమంలో ఎపిసిహెచ్ నాగేశ్వరరావు, శివాంజనేయ ప్రసాద్, కె వీరాంజనేయులు, లయన్ మద్దు వెంకట సుబ్బారావు, వల్లెపు శ్రీనివాసరావు, మధు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శీలం వెంకటేశ్వర్లు

బీసీలకు అన్యాయం

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్రంలో బిసిలకు అన్యాయం జరుగుతుందని బిసి నవ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు ఆరోపించారు. రాష్ట్రంలో 60 శాతంకుపైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కటం లేదని పేర్కొన్నారు. 5 శాతం కూడా లేని అగ్ర కులాల నుండి 90 శాతం పదవులు పొందుతున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే విధంగా రిజర్వేషన్ పెంచాలని కోరారు. జనాభా ప్రాతిపదికను దామాషా ప్రకారం బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ నెల 22న రిజర్వేషన్ల పెంపు కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిసిలు ఐక్యంగా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. స్థానికంగా జరిగిన సమావేశంలో ఊటుకూరు వెంకటేశ్వర్లు, గాదె హరిహరరావు, అనుభం వెంకటేశ్వర్లు, మునగపాటి నాగరాజు, బూదాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

ప్రజాశక్తి - బాపట్ల

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించినట్లు న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బాపట్ల 6వ అదనపు జిల్లా జడ్జి కె శ్యాంబాబు తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడానికి 5 బెంచీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 1272 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. వాటిలో 70 సివిల్, 1193 క్రిమినల్, 9 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. రూ.4.26కోట్ల లావాదేవీలు జరిగాయన్నారు. లోక అదాలత్‌లో 6వ అదనపు జిల్లా జడ్జి కె శ్యాం బాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి వాణి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం కళ్యాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి రేణుకలత కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. అదాలత్‌కు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గవిని శ్రీనివాసరావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంచర్ల అవినాష్, కుర్రా రవి, కె రవిబాబు, కత్తి నాగలక్ష్మి, కె శివరామకృష? వ్యవహరించారు.

పర్చూరు : స్థానిక కోర్టు భవనాల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 844 కేసులు పరిష్కారమైనట్లు సీనియర్ సివిల్ జడ్జి కె ప్రశాంతి తెలిపారు. 19 సివిల్, 49 క్రిమినల్, ఒకటి ఎక్సైజ్, మూడు చెక్ బౌన్స్, 770 పెట్టి, ఒకటి ప్రీ లిటికేషన్, 12 అడ్మిషన్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి శాంతి, లోకదాలత్ బెంచ్ సభ్యులు కె సాల్మన్, ఆర్ శ్రీనివాసరావు, అశోక్ కుమార్, ధనలక్ష్మి, న్యాయవాదులు, కక్ష దారులు, కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో న్యాయ మూర్తులు

అద్దంకి : స్థానిక కోర్టు సముదాయం ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. లోక్ అదాలత్ లో 1368 కేసులు పరిష్కరించినట్లు సీనియర్ సివిల్ జడ్జి డి నాగ వెంకటలక్ష్మి తెలిపారు. 24 సివిల్, 108 క్రిమినల్, 10 చెక్కు బౌన్స్, మూడు మనోవర్తి, ఒకటి గృహం హింస, 77 ఎక్సైజ్, 1145 పెట్టి కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. రూ.1.12కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జై శ్రీసీత, ప్రిన్సిపల్ అడిషనల్ జూనియర్స్ సీడ్ జడ్జి బి అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎడవల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ బెంచ్ సభ్యులు ఎన్ హరిబాబు, టి అనూష, కె సంజీవ బాబు, సత్యవతి, డి హైగ్రీవా చారి, న్యాయవాదులు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

ప్రజాశక్తి - బాపట్ల

ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాళ్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తే అనుకోని రీతిలో ఏదైన జరిగే ప్రమాదం జరిగితే ప్రాణాలు కాపాడుకోవచ్చుని చందోలు ఎస్ఐ శివకుమార్ సూచించారు. రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన చోదకులకు హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. చిన్న ప్రమాదం పెద్ద నష్టానికి దారితీస్తుందని చెప్పారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించా లని చెప్పారు. మితవేగంతో ప్రయాణం చేయాలని అన్నారు. అతివేగంతో ప్రయాణించి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దన్నారు.

హెల్మెట్‌పై అవగాహన కల్పిస్తున్న చందోలు ఎస్ఐ శివకుమార్

నిజాంపట్నం : ప్రతి ఒక్కరు బైకు నడిపేటప్పుడు తగు చర్యలు తీసుకుని, హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని ఎస్ఐ కందుల తిరుపతిరావు తెలిపారు. ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా శనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహించారు. అందులో భాగంగా వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వాహన దారులకు అవగాహన కల్పించారు. మోటార్ సైకిల్ నడపే వాళ్లందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాని

ఈపూరుపాలెంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

పంచాయతీ కార్యాలయానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని ఈపురుపాలెంలో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ ప్రాంగణాన్ని అధికారులు, గ్రామ నాయకులతో కలిసి శాసన సభ్యులు ఎంఎం కొండయ్య శనివారం పరిశీలించారు. పంచాయితీ కార్యాలయం తోపాటు కూరగాయల మార్కెట్, దుకాణ సముదాయం ఉన్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో మాట్లాడారు. వ్యాపార సముదాయం ద్వారా గ్రామానికి ఆదాయం వచ్చే తరహాలో నిర్మాణం చేయాల్సిన భవన నమూనాపై అధికారులనుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

పేదలకు వరం సిఎం సహాయ నిధి

ప్రజాశక్తి - చీరాల

అనారోగ్యతో బాధపడుతున్న పేదల ఆరోగ్య రక్షణకు సిఎం సహాయనిధి వరమని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలో పేదలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. దేశాయిపేట పంచాయతీ శాంతినగర్‌కు చెందిన టిడిపి గ్రామ మాజీ అధ్యక్షులు నెమ్మని వెంకట పిచ్చయ్యకు రూ.6లక్షల విలువైన ఎల్ఒసి శనివారం అందజేశారు. ఆపరేషన్ ఇంటికి వచ్చిన పిచ్చయ్యను పరామర్శించారు.

మాట్లాడుతున్న తహశీల్దారు రవి నాయక్

ప్రకాశంలో విలీనం పట్ల హర్షం

ప్రజాశక్తి - బల్లికురవ

నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో భాగం చేసినందుకు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు మండల అధికార యంత్రాంగం కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాద తీర్మానం ఆమోదించారు. ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తహశీల్దారు రవి నాయక్, ఎంపిడిఒ కుసుమ కుమారి ధన్యవాద తీర్మానం ప్రతిపాదించారు. మండల అధికార యంత్రం హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు. 2026 డిసెంబర్ కల్లా మండలంలో రీ సర్వే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సర్వే పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించే విధంగా లక్ష్యాలు పూర్తి చేస్తామని అన్నారు. వేమవరం నాలుగు రోడ్ల కూడలి, పారిశ్రామిక వాడలో రెండు రోజుల వ్యవధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. సైడ్ కాలువల నిర్మాణం, వ్యర్థాల తొలగింపు, రహదారులపై నీటి ట్యాంకర్ల ద్వారా దుమ్ము లేవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గ్రానైట్ సంఘ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి విధి విధానాలు ప్రకటిస్తామని తెలిపారు. ఎంపిడిఒ కుసుమ కుమారి మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఎఇ

హెల్మెట్.. ప్రాణానికి రక్షణ కవచం

ద్విచక్ర వాహనదారులు తప్పక ధరించాలి: జిల్లా ఎస్‌పి బి ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'హెల్మెట్ బరువు కాదు, అది మీ ప్రాణానికి రక్షణ కవచంలాంటిది, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి' అని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు శనివారం జిల్లా వ్యాప్తంగా హెల్మెట్ వినియోగం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ ధారణతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రధాన రహదారులు, కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రమాదం సంభవించినప్పుడు తలకు తీవ్ర గాయాలు కాకుండా హెల్మెట్ రక్షిస్తుందని, తద్వారా ప్రాణాపాయం నుంచి కాపాడుతుందని వివరించారు. అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ప్రత్యేకంగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడిపిన వాహనదారులను పోలీసులు అభినందిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు. హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా, తమ ప్రాణాలను కాపాడుకునే ముఖ్యమైన భద్రతా చర్యగా భావించాలని తెలిపారు.

హెల్మెట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ అధికారులు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో ఎక్కువమంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారేనని తెలిపారు. దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించక పోవడమేనన్నారు. ఇటీవల చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రధానంగా తలకు తగిలిన తీవ్ర గాయాల కారణంగా ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని, ఈ ఘటన వారి కుటుంబాలకు తీరని శోకాన్ని మిగిల్చిందని అన్నారు. అదే వారు హెల్మెట్ ధరించి ఉన్నట్లయితే ప్రాణా పాయం నుంచి బయటపడే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల తల, మెడ భాగాలు కవర్ అవుతూ తీవ్ర గాయాల నుంచి రక్షణ కలుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే మరణాలతో కుటుంబాలు ఒక్కసారిగా ఛిన్నాభిన్నం అవుతున్నాయని, తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురు చూస్తుంటారని ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని, ప్రజల సహకారం ఉంటేనే ప్రమాదాలను సమర్థవంతంగా తగ్గించగలమని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రాణం ఎంతో విలువైనదని, ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఎస్‌పి కోరారు.

సిఐటియు అఖిల భారత మహాసభలు

జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చీమకుర్తి

ఈ నెల 31 నుంచి 2026 జనవరి 4 వరకూ విశాఖపట్నంలో నిర్వహిస్తున్న అఖిలభారత సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకుడు పల్లాపల్లి ఆంజనేయులు కోరారు. స్థానిక సివిల్ సప్లయి గోడౌన్ వద్ద ముఠా వర్కర్స్ గేట్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 1970 సిఐటియు ఏర్పాటు చేసిన తర్వాత మొట్టమొదటి సారిగా విశాఖపట్నంలో అఖిల భారత సిఐటియు మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నడూ జరగని విధంగా పాలకులు, పెట్టుబడిదారులు ఒక్కటై కార్మిక వర్గంపై దాడులు చేస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఇలాంటి కష్టాలను ఎన్నడూ ఎదుర్కొనలేదని పేర్కొన్నారు. యావత్ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే అంశాలను మహాసభలో చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. మహాసభల జయప్రదానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిందె ఆంజనేయులు, నాగరాజు, బ్రహ్మయ్య, వెంకయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు

అవగాహనతోనే.. రోడ్డు ప్రమాదాల నివారణ

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రహదారి ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదం జరగని రోజు అంటూ ఉండటం గగనమై పోతోంది. తరచూ పమ్రాదాలు జరిగే పాం్రతాలను గుర్తించాలని, రోడ్డు భదత్రపై అవగాహన కార్యకమ్రాలు నిరంతరం కొనసాగించాలని పైనుంచి కింద స్థాయి వరకు పోలీస్ అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలున్నాయి. కానీ కొన్ని పోలీసుస్టేషన్ల పరిధిలోనే చర్యలుంటున్నాయి. రహదార్లు సక్రమంగా లేక కొన్ని చోట్ల అతివేగం కారణంగా మరి కొన్నిచోట్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రహదారుల పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే పద్రేశాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టవలసి ఉంది. బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, హెచ్చరిక బోర్టులు పెట్టించడం చెయ్యాలి. రహదారులపై హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ రేడియం స్టిక్కర్లు పెట్టాలి. రోడ్లపై ఉన్న గుంతల కారణంగా ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో రహదారుల్లో ఇంజనీరింగ్ లోపాలు ఉన్న పాం్రతాలను గుర్తించి వాటిని సరిచేయించాల్సి ఉంది. రహదారి ముఖ్య కూడళ్లలో రాత్రి సమయంలో లైటింగ్ సరిగా లేని చోట్ల లైట్లు ఏర్పాటు చేయించాలి. ప్రధానంగా జాతీయ రహదారులపై సరిగ్గా అవగాహన లేక అతివేగంగా వెళుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం లేదా అతివేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందువలన రహదారులపై తరచుగా తనిఖీలు జరపాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ పరిక్షలు విస్తృతంగా జరపాలి. రోడ్లపై నిలిపి ఉంచుతున్న వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అలా ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి. డ్రైవర్లకు తరచుగా అవగాహన కల్పించాలి. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.

బాపట్ల జిల్లాలో 2.16 లక్షల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు. ఈ మేరకు 117 ధాన్యం సేకరణ కేంద్రాలు ప్రారంభించారు. 73 మిల్లులను ఎంపిక చేశారు. రైతుల అవసరాల మేరకు టార్పాలిన్ పట్టలు, గోనె సంచులు ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేశారు. రైతులు వరి ధాన్యం బాగా ఎండిన తర్వాతే సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, ధాన్యంలో 17 శాతం కంటే తక్కువ తేమ ఉండేలా రైతులు చూసుకోవాలని చెప్పారు. ఈ కారణంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ పంట అమ్మాలంటే తేమ శాతం 17గా ఉండాలి. కాని వరి కోతలు ప్రారంభం అయినప్పటి నుంచి వర్షాలు లేదా మంచుతో ధాన్యాన్ని ఆరబెట్టుకునే అవకాశం రైతులకు ఉండడం లేదు. ధాన్యం ఆరబెట్టుకునే అవకాశం లేక రైతులు తేమ శాతం ఎక్కువగా ఉంటున్నందున రైతులు భారీగా నష్టపోతున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునే వసతులు జిల్లాలో లేవు. ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలి. తేమ శాతంలో సడలింపు ఇవ్వడం ద్వారా రైతులు నష్టపోకుండా చూడాలి. గతేడాది ధాన్యం అమ్మకాల్లో తేమ శాతం 22 వరకు సడలింపు ఇచ్చారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. ధాన్యంలో తేమ 17 శాతానికి మించి ఉన్న సందర్భాల్లో కేంద్రాల సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇలాంటి అవకతవకలు జరగకుండా చర్యల అవసరం ఉంది.

డీలర్లు కృత్రిమంగా ఎరువుల కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రైతు సేవా కేంద్రాలు, బయట మార్కెట్‌లో ఎరువుల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. రైతు సేవ కేంద్రాలు, రైతు సహకార సంఘాలలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని చెబుతున్నారు కాని, అవి సామాన్య రైతులకు చేరడం లేదు. బాపట్ల జిల్లాలోని రైతు సేవ కేంద్రాలలో 6,500 టన్నుల యూరియా, సొసైటీల వద్ద మరో 4,458 టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెబుతున్న క్రమంలో ఎరువుల అవసరం ఉన్న రైతులకు అవి చేరే చర్యలు తీసుకోవాల్సి ఉంది. రైతులకు బీమా వర్తింపచేయాలి. కౌలు రైతులు అందరికీ సిసిఆర్‌సి కార్డులు ఇవ్వాల్సి ఉంది.

స్క్రబ్ టైఫస్ పేరు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తుంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రజలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. నవారు, నులక మంచాలు ఎక్కువగా వినియోగించే వారు ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు వైద్యనిపుణులు గుర్తించారు. నల్లిని పోలి ఉండే కీటకం వల్ల వస్తున్న ఈ స్క్రబ్ టైఫస్‌ను నిర్లక్ష్యం చేస్తే వ్యాధిగ్రస్థులు కోమాలోకి వెళ్లే అవకాశం ఉంది. దీని బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. పాత మంచాలు, పరుపులు, దిండ్లు లాంటివి తీసివేయాలి. పిల్లలకు కాళ్లు చేతులు కప్పి ఉంచేలా దుస్తులు వేయటం వల్ల కీటకాలకు దూరంగా ఉండవచ్చునని వైద్యులు చెబుతున్నారు. ఊపిరి తిత్తులలో వాపు వచ్చి ఊపిరి తీసుకోవటం ఇబ్బందిగా ఉంటే స్క్రబ్ టైఫస్ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలి.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

కలెక్టర్ రాజాబాబుతో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కలెక్టర్ పి రాజబాబును ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన ఎంపీ మాగుంట పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.